

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com



అవకాశవాద పార్టీలను ఓడించాలి

- కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుల జీ.నాగయ్య

నవతెలంగాణ-మంచాల

అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి, కమ్యూనిస్టులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి భవన్‌లో పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగయ్య హాజరై మాట్లాడారు.. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిం చాలన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) అభ్య ర్థులు ఎమ్మెల్యేలుగా గెలిచినట్టు తెలిపారు. కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తారని అన్నారు. భూమి లేని పేదలకు వేల ఎకరాల్లో భూములు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. నిరంతరం ప్రజా సమస్యలే ఎజెండాగా పని చేశారని,

మిగతా 2లో...

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పనులను వేగవంతం చేయాలి



- వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి
- ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లో పనులు ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పరిశీలన

2లో...

నామినేషన్ల జోరు..

ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి నామినేషన్ల పర్వం జోరందుకుంది. ప్రధాన పార్టీ నుంచే కాకుండా స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేస్తున్నారు. మొదటి, రెండు రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ నామమాత్రంగా కొనసాగినప్పటికీ.. ఐదు, ఆరు రోజుల్లో భారీగా నామినేషన్లు వేశారు. బుధవారం ఒక్కరోజే 81 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల మరో రెండు రోజులే గడవు ఉండడంతో నేడు, రేపు నామినేషన్ల పర్వం కొనసాగనుంది.

నవతెలంగాణ - రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

- 6వ రోజు 81 దరఖాస్తులు
- ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్
- చేవెళ్లలో కాంగ్రెస్ రెబల్‌గా వసంతం నామినేషన్
- ఇప్పటి వరకు 168 మంది నామినేషన్
- రంగారెడ్డి జిల్లాలో 125, వికారాబాద్‌లో 43 నామినేషన్లు



ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి ఇప్పటి వరకు 168 మంది దరఖాస్తులు చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో 125 మంది ఎమ్మెల్యే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా.. వికారాబాద్ జిల్లాలో 43 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్లు వేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ :

రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులుగా మహేశ్వరం నియోజకవర్గం నుంచి కేఎల్‌ఆర్ (కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి), ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి, కల్వకుర్తి అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డి, వికారాబాద్ జిల్లాలో తాండూర్‌లో బుయ్యని మనోహర్ రెడ్డి, కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి, పరిగిలో రామోహన్‌రెడ్డి, వికారాబాద్‌లో ప్రసాద్ కుమార్ నామినేషన్లు దఖాలు చేశారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థుల నామినేషన్ :

బీఆర్‌ఎస్ నుంచి రంగారెడ్డి జిల్లాలో చేవెళ్లలో కాలే యాదయ్య, షాద్‌నగర్ నుంచి అంజయ్య యాదవ్, కల్వకుర్తి జైపాల్ యాదవ్, ఎల్‌బీనగర్ సుధీర్‌రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి అరికెపూడి గాంధీ నామినేషన్లు వేశారు.

మిగతా 2లో...

ఇవాళ్ల ఇటు..రేపు ఎటో

- అటువారు ఇటు.. ఇటువారు అటు
- కులాల మద్దతుకు నేతల పాట్లు
- జోరందుకున్న పార్టీ ఫిరాయింపులు
- పోటీపడి చేర్చుకుంటున్న నాయకులు
- ఇబ్రహీంపట్నం సెగ్మెంట్లో వేడెక్కిన ఎన్నికల ప్రచారం

8లో...



కాంగ్రెస్ సునామీ సృష్టించడం ఖాయం

- టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి
- ఉచిత విద్యుత్తుకు పేటెంట్ కాంగ్రెస్ ఘనత
- 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తే ఎన్నికల నుంచి తప్పుకుంటా
- శంషాబాద్‌లో కాంగ్రెస్ విజయభేరి సభ

నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ సునామి సృష్టించబోతుందని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతులకు కరెంటు మూడు గంటలు ఇస్తారని కేసీఆర్



అబద్ధ ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, రైతులపై కేసులు ఎత్తివేస్తూ తొలి సంతకం చేశారన్నారు. పార్టీ ఉచిత విద్యుత్తుకు పేటెంట్ హక్కు కలిగి ఉందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎక్కడైనా 8 నుంచి 10 గంటల ఉచిత విద్యుత్ రైతులకు ఇస్తున్నట్లయితే నిరూపించాలని సవాల్ విసిరారు. రైతులకు 24 గంటలు బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తు ఇస్తున్నట్లు ప్రకటిస్తే తాను, రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల్లో నామినేషన్లు వేయమన్నారు. నిరూపించకపోతే శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ ముక్కు నేలకు రాస్తారా అంటూ ప్రశ్నించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని తొండుపల్లిలో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ విజయభేరి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆనాడు ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, ఐటి కంపెనీలు తీసుకురావడం వల్లనే ఈ ప్రాంతం భూముల డిమాండ్ పెరిగిందన్నారు. నియోజకవర్గంలో రూ.100 కోట్లకు ఎకరం విలువైన భూములను తమ ప్రభుత్వం

మిగతా 2లో...

c m y k

నామినేషన్ల జోరు..

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లాలో పరిగి నుంచి మహేశ్‌రెడ్డి, తాండూర్ నుంచి రోహిత్‌రెడ్డి, వికారాబాద్ నుంచి మెతుకు ఆనంద్‌లు తమ నామినేషన్లు వేశారు. వీరితోపాటు బీఎస్పీ, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు సైతం తమ నామినేషన్లను దాఖలు చేశారు.

చేవెళ్ల కాంగ్రెస్ రెబల్‌గా సున్నం వసంతం నామినేషన్

చేవెళ్ల నుంచి కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నియోజకవర్గ సీనియర్ నాయకులు సన్నపు వసంతం బుధవారం నామినేషన్ వేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇన్నాళ్లు పార్టీ కోసం పనిచేసినట్టు తెలిపారు. తనమ అనుచరుల సూచన మేరకు పోటీలో ఉన్నట్టు తెలిపారు. అధిష్టానం తనను ఇంకా గుర్తిస్తుందని ఎదురు చూస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా దండం రాంరెడ్డి నామినేషన్ వేశారు. నామినేషన్లకు మరోరెండు రోజులే గడువు ఉండడంతో ఈ రెండ్రోజుల్లో నామినేషన్ల పర్వం జోరుగా కొనసాగనుంది.

కాంగ్రెస్ సునామీ సృష్టించడం ఖాయం



(మొదటి పేజీ తరువాయి)

సాధించిన ఘనతని అన్నారు. దళితులకు, బడుగు, బలహీన వర్గాలకు కేటాయించిన ప్రభుత్వ భూములను దోచుకు తింటున్న సీఎం.. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. 111 జీవో ఎత్తివేయలేదని బీఆర్ఎస్ ఎంపీ, కేటీఆర్ ఈ జీవో పరిధిలో అక్రమంగా ఫామ్ హౌస్ కట్టుకుంటే మున్సిపల్ అధికారులు వెళ్లడం లేదన్నారు. ఎయిర్‌పోర్టుకు రావాల్సిన ఎంఎంటీఎస్ రైలును సీఎం కేసీఆర్ జీఎంఆర్ కుమ్మక్కై అడ్డుకున్నారని ఆరోపించారు. మైనార్టీలకు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు ఎంపీ విష్ణు ప్రసాద్, కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పిఎస్ సంజయ్ యాదవ్, మండల అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ ధనుంజయ కోటేశ్‌గౌడ్, కే.లక్ష్మయ్య, మహేందర్ ముదిరాజ్, జిల్లా ఆనంద్, రాములునాయక్, శంషాద్దీన్, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, వై సంగీత సిద్ధేశ్వర్, తొంట గౌతమి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద పార్టీలను ఓడించాలి

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ వేదికగా చేసుకుని పేదలకు కావాల్సిన, దక్కాల్సిన పథకాలు రావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రం కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందన్నారు. నిత్యావసర ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. ప్రజా వ్యతరేక విధానాలను అవలంభిస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, సిలివేరు రాజు, డబ్బికార్ మమత, ఆర్. స్వామి, మండల కమిటీ సభ్యులు పోచమోనీ కృష్ణ, పుల్లగల్ల గోపాల్, పగడాల వెంకటేష్, ఆవుల యాదయ్య, కాళ్ళ జంగయ్య, నూకం రవి, అన్నారం లెనిన్, సయ్యద్ ఫాయస్ పాషా, తదితరులు ఉన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసులు దాడులు

- 6 మంది యువతులు అదుపులోకి తీసుకున్న పోలీసులు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

గుట్టు చప్పుడు కాకుండా ఇండ్ల మధ్యనే వ్యభిచార గహాన్ని నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేసి ఆరు మంది యువతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీ ప్రాంతానికి చెందిన పాతబస్తీకి చెందిన ఇమ్రాన్, ఆశ బి ఇద్దరు కలిసి కొంతకాలంగా శివరాంపల్లిలోని ప్రభాకర్ జి కాలనీలో ఒక ఇంటిని అద్దెకి తీసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి అమ్మాయిలను తీసుకొని వచ్చి అక్కడ వ్యభిచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇది గమనించిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఉదయం అత్తాపూర్ పోలీసులు ఆ గృహంపై దాడులు నిర్వహించి ఆరు మంది యువతులను, ఇద్దరు విటులను అదుపులోకి తీసుకున్నారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి సెల్ ఫోన్లు, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. వ్యభిచార నిర్వహిస్తున్న ఇమ్రాన్, ఆశ బి అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియ పనులను వేగవంతం చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ-పరిగి

సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహించే సాధారణ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూంల్లో చేపడుతున్న పనులను జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. టాయిలెట్స్ సౌకర్యాలతో పాటు,నీటి సరఫరాకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి, పోలింగ్ ఏజెంట్లకు వాహనాల పార్కింగ్ స్థలానికి ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన మీడియా కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పరిగి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి నామినేషన్ల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారి విజయ కుమారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు, రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియామవలిని అనుసరిస్తూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలన్నారు. ఓటర్లను మభ్య పెట్టే విధంగా డబ్బులు, మద్యం, వస్తువులను పంపినీ చేస్తున్నట్లుగా తెలిస్తే సమాచారం అందించాలని తెలిపారు. సి-విజిల్ ఆప్‌ను డౌన్ లోడ్ చేసుకొని దాని ద్వారా ఎలాంటి ఫిర్యాదులైన చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఫారం 12డి ద్వారా ఓటు దరఖాస్తు చేసుకున్నవారికి తమ ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, ఆర్ అండ్‌బీ డిప్యూటీ ఇఇ బి.సురేందర్, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ బీఆర్ఎస్ కంచుకోట

- ప్రజా సేవకే నా జీవితం అంకితం
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్
- కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్ లో చేరికలు



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని, ఇక్కడ ఇతర పార్టీలకు డిపాజిట్లు కూడా రావని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలందరూ అభివృద్ధి చేసిన పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. తను ప్రజల మనిషినని, ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని, తన జీవితం ప్రజాసేవకే అంకితం అని అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజల తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో..

డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వెంకటేష్ సోమ శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లక్ష మెజార్టీతో గెలుస్తారని వారు స్పష్టం చేశారు. ఈ ప్రచారంలో తాటిపాముల రాముగౌడ్, మల్లేష్, సాయి, కిషోర్, కిరణ్, హనుమంతు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



'ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసుకుందాం'

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మరోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ కోరారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎస్ఎపీ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఎస్ఎపి కళాశాలలో చదువుకున్న జ్ఞాపకాలు ఎన్నో గుర్తుకు వస్తున్నాయని కళాశాలకు విడదీయరాని బంధం ఉందని, కళాశాలలో చదువుతున్నప్పటి మిత్రులను కలిసి జ్ఞాపకాలను పంచుకున్నారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండి తస్వర్‌అలీ, సభ్యులు జి. నాగేందర్ గౌడ్, అమ్రాది నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం



- కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

నవతెలంగాణ-చందానగర్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీని గెలిపిద్దామని కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి కోరారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎన్ క్లేవ్ కాలనీలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, యశ్వంత్, నరేందర్ బల్లా, రాహుల్, అవినాష్ రెడ్డి, నిఖిల్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. స్వీప్ ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓటరు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో అందరూ పాల్గొనాలని తెలిపారు. ఇతరులకు కూడా ఈ విషయాన్ని చెప్పాలన్నారు. కళాశాలలో దాదాపు 100 శాంతం మంది విద్యార్థులు ఓటు హక్కు కలిగి ఉన్నందుకు సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి ఎన్. మల్లేశం, కళాశాల హెచ్ఓడీ డాక్టర్ సునీల్ కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజాన్ని నిర్మిద్దాం

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ
- జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచారోద్యమం
- ప్రజాసైన్స్ ఉద్యమ దక్కోణం గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్ , వికారాబాద్ రూరల్

శాస్త్రీయ సమాజాన్ని నిర్మిద్దామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న, జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచారోద్యమం బాల విజ్ఞానమేళ, సైన్స్ జా తర, సైన్స్ ఎగ్జిబిషన్స్, కళాజాతా, మిరకిల్ ఎక్స్‌పోజర్, వివిధ రూపాల్లో నాలుగు నెలలపాటు ప్రచారాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి సంబంధించిన పోస్టర్‌ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కె. సుదర్శన్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేండ్లుగా ప్రముఖులు శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బ తీయడానికి చేస్తున్న అనేక ప్రయత్నాలను మనం చూస్తున్నామని అన్నారు. పురాణగాథల ను సైన్సుగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిం చడం కూడా మనం గమనించవచ్చునని తెలి పారు. నిజానికి ఈ రకమైన ప్రచారాలు మన ప్రాచీనులు సాధించినా అసలైన గొప్ప శాస్త్ర ఆవిష్కరణలను కించ పరుస్తాయని తెలిపారు. ఇది యువత మెదళ్లలో చేరి దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించడానికి అవసరమైన పరిశోధనలు, కేటాయింపులు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. అందరూ శాస్త్రీయత వైపు అడుగులు వేయాలన్నారు. జిల్లా నాయకులు అబ్దుల్ కవి, ఎం.పుష్ప లత, ఎం.రత్నం, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఫార్మాను రద్దు చేయిస్తా

- ఫార్మాపై బీజేపీ ద్వంద వైఖరి
- ఫార్మాపేరుతో మేడిపల్లిలో రూ.40 కోట్ల కుంభకోణం
- ఫార్మాను అడ్డం పెట్టుకుని రూ. కోట్లు కాజేసిన బీఆర్ఎస్ నాయకులు
- కౌలు రైతుల భూములపై కన్నేసిన ప్రభుత్వం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి





నవతెలంగాణ-యాచారం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాను రద్దు చేయిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాధిత రైతుల సభకు మండల పరిధిలోని మేడిపల్లి, కుర్మిద్ద, సింగారం, తాడిపర్తి, నానక్‌నగర్ గ్రామాల రైతులు హాజర య్యారు. ఈ సభకు మద్దతుగా జాతీయ కాంగ్రెస్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి కోదండ రెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంలు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాను రద్దు చేయాలని రైతులు రంగారెడ్డిని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఫార్మా బాధిత రైతులందరికీ కాంగ్రెస్ అండగా నిలబడుతుందన్నారు. ఫార్మా విషయంలో అన్ని రకాల పర్మిషన్లు ఇచ్చింది బీజేపీ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఈ ఫార్మా విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ద్వంద వైఖరిని అవలంభిస్తుందన్నారు. ఫార్మా భూ సేకరణ విషయంలో ఒక్క మేడిపల్లిలోనే రూ.40 కోట్ల కుంభకోణం జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని మేడిపల్లిలో భూ కుంభకోణానికి పాల్పడ్డారని విమర్శించారు. ఫార్మా విషయంలో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వానికి ఏజెంట్‌గా పని చేశారని తెలిపారు. ఫార్మాను రద్దు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసినా కూడా పట్టించుకోలేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేయిస్తామని రైతులకు హామీనిచ్చారు. ఈ విషయాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఫార్మా రద్దు విషయాన్ని చేర్చేందుకు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని రైతులకు తెలియజేశారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఫార్మా బాధిత రైతులంతా మద్దతు ఇచ్చి, ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం రైతుల పక్షాన ప్రొఫెసర్ కోదండరాం ఫార్మాసిటీ రద్దు విషయాన్ని కాంగ్రెస్ నాయకులు మేనిఫెస్టోలో పెట్టాలని అడిగారు. కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ గెలుపు కోసం రైతులంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజశేఖర్ రెడ్డి, రమేష్, కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, లక్ష్మీపతి గౌడ్, ఒక్క కురుమ శివకుమార్, మాజీ ఎంపీపీలురాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీనివాస్ నాయక్, అమృత సాగర్, నాయిని సుదర్శన్ రెడ్డి, టీజేఎస్ నాయకులు నిరంజన్, సత్యం ఫార్మసిటీ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, కనమోని గణేష్, ఫార్మాసిటీ బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.



సబితమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

అభివృద్ధికి మారుపేరు సబితమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సబితమ్మను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, సీఎం కేసీఆర్ కిట్టు కల్యాణలక్ష్మి పథకాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి, నిరుపేదలకు భరోసానిచ్చారని తెలిపారు. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి కావాలంటే సబితమ్మను మరొకసారి గెలిపించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మన్నే జయేందర్, ఎంపీటీసీ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, నాయకులు వెంకటేష్, హనుమంత రెడ్డి, ఉదయ్ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

రాజేందర్‌రెడ్డి ఆశయసాధనకు కృషి చేస్తాం

- ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-షాబాద్



దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కషి చేస్తామని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలో దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి 68వ జయంతి వేడుకలు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డిలతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నర్సింగారావు, మాజీ ఏఎంసీ చైర్మన్లు వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మతీన్, రాజేందర్ గౌడ్, మదు సూదన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, రమేష్ దర్శన్, మయూర్, అవిలాష్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య





నవతెలంగాణ-చేవెళ్ల

బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని గుండాల ఎంపీటీసీ తిపని సుజాత శివారెడ్డి, కాంతరెడ్డితో పాటు సుమారు 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పం చులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యాశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ గణేష్, నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, గంగిడ్డి శ్రీరాం రెడ్డి, గంగిడి శ్రీనివాస్ రెడ్డి, బాలరాజ్, శ్రీనివాస్, వీరేందర్ రెడ్డి, వెంకటయ్య, రాంరెడ్డి, హాసిఫ్, బాసీత్, విఠల్ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేష్, జగన్ రెడ్డి, కోలన్ శ్రీకాంత్ రెడ్డి, దయాకర్ ముదిరాజ్, రంగారెడ్డి, నర్సింహాలు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములు లాక్కోవడం కేసీఆర్ పని

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

ధరణి పేరు చెప్పి ప్రభుత్వ భూ ము లను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన అనుచరులు లాక్కోవడమే జరిగిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి అన్నారు. బుధవారం శంకర్‌పల్లిలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం బీజేపీలోకి రావడంతో ప్రజల ఆదరణ పెరుగు తుందన్నారు. కోకాపేట్ భూముల్లో ఎకరా 100 కోట్లు, రంగారెడ్డి జిల్లా భూములను అమ్ముకుని తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నడిపిస్తున్నారని ఎద్దేవా చేశారు.సీఎం కేసీఆర్ మాయల ఫకీరులా ప్రజలకు మాయమాటలు చెప్పి, అధి కారంలోకి రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమ ర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బిర్లా నరసింహ, పార్టీ అధ్యక్షుడు రాములు గౌడ్, దోపిడి కృష్ణారెడ్డి, బిర్లా సురేష్, ఐలయ్య సత్యనారాయణ ఉన్నారు.

రాష్ట్రాన్ని దోచుకుంటున్న ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

సీఎం కేసీఆర్ మాయమాటలకు, ఎవరు మోసపోకుండా, రాష్ట్రాన్ని దోచుకు తిన్న బీఆర్ ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని రెడ్డి కాలనీ, మైనార్టీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ మన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి పామిన భీంభరత్‌కు ప్రజలు అడుగడుగునా హారతులు పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయ మన్నారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మున్సిపల్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, వై.ప్రకాష్‌గుప్తా, మండల మున్సి పల్ ప్రధాన కార్యదర్శిలు ఏనుగు రవీందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, సింగపురం రామచందర్, శ్రీశైలం యాదవ్, జిల్లా కార్యదర్శి రాజుగౌడ్, కొండకల్ పెంటయ్య టంగుటూరు యాదిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ హుస్సేన్, ప్రశాంత్, సర్ తాజ్, తౌపిక్, ఎజాస్, బలవంత రెడ్డి, శంకరయ్య తదితరులు ఉన్నారు.





రేపు సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్

- పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగిళ్ల శ్యామ్ సుందర్

నవతెలంగాణ-మంచాల

రేపు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య నామినేషన్ కార్యక్రమం ఉన్నందున పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కా.నాగిల్ల శ్యామ్ సుందర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేపు శుక్రవారం ఉదయం 10 గంటలకు నామినేషన్ ఉంటుందని , కా,పాషా, నరహరి స్మారక కేంద్రం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకూ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు

- శంకర్‌పల్లి ఎపీపీ గోవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-శంకర్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే సంక్షేమ పథకాలు వచ్చాయని శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కావలి గోపాల్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కొండకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, మున్సిపల్ వాసుదేవ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎంపీటీ సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ భూపాల్ యాదవ్, గోవింద్ రెడ్డి, టంగుటూరు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేసి, ఎమ్మెల్యే కిషన్ రెడ్డిని గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకుడు బిలకంటి శేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-యాచారం

ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి నాలుగోసారి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బిలకంటి శేఖర్ రెడ్డి కోరారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కరపత్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కిషన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహకారంతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించారని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో నాలుగోసారి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీ, ఎంపీటీసీ వర్త్యవత్ రజిత రాజు నాయక్, ఉప సర్పంచ్ మూడేళ్ల గోవర్ధన్ రెడ్డి, కారోబారు నూకం మహేందర్, పంది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-మంచాల



మండల పరిధిలోని దాద్‌పల్లి, చీదేడ్, ఆరుట్ల, అంబోత్‌తండా గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్టు కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. నర్సింగ్ వెంకటస్వామి, నర్సింగ్ రావు, తదితరలు 100 మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఆయన తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండాను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ-యాచారం

నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండాను గెలిపించాలని ఓటర్లను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ కోరారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ (ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్ని, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజా సంక్షేమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నంలో పదేండ్లుగా నిరుపేదలకు కనీసం ఇండ్ల జాగాలు కూడా ఇవ్వలేదన్నారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) ఎన్నో భూ పోరాటాలు చేసి, వందల ఎకరాల భూములు నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర ఎర్రజెండాకే ఉందన్నారు. నిరంతరం ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) పార్టీ ఎర్రజెండాను గెలిపించాలని ప్రజలకు తెలియ జేయాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నడూ సీపీఐ(ఎం) అధికారం ఆశించి పనిచేయలేదని, ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని వివరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మూడుసార్లు సీపీఐ(ఎం) పార్టీ నుంచి ఎమ్మెల్యేలు గెలుపొందారని గుర్తుచేశారు. అందుకే మరోసారి ప్రజలంతా ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) పారీకి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.మధుసూదన్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ప్రతి పక్షాల అడ్రస్ గల్లంతు



- ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అన్ని సీట్లు గెలుస్తాం
- సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు అవుతుందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అన్ని సీట్లు బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల ఉనికి లేదన్నారు. ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ చెబుతున్నవన్నీ బూటకాలని, ముందుగా పక్క రాష్ట్రం కర్నాటకలో అమలు చేయాలన్నారు. సీఎం కేసీఆర్ మూడవ సారి ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. పదేండ్లుగా చేవెళ్ల నియోజవర్గంలో ఎంతో అభివృద్ధి చెందాయనీ, షాబాద్ మండలంలో చందన్ వెళ్లి, సీతారాంపూర్‌లో పెద్దపెద్ద కంపెనీలు వచ్చాయనీ, వాటిలో యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ నర్సింగ్‌రావు, ఎఎంసీ చైర్మన్లు వెంకటయ్య, శ్రీనివాస్ గౌడ్, నాయకులు రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చేవెళ్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సున్నపు వసంతం నామినేషన్

నవతెలంగాణ-చేవెళ్ల



కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్య ర్థిగా చేవెళ్ల నియోజకవర్గ సీని యర్ నాయకులు సన్నపు వసంతం బుధవారం నామినేషన్ వేశారు. అంతకు ముందు చేవెళ్ల వెంకటేశ్వర ఆలయం నుంచి భారీగా ప్రజలతో పార్టీ కార్యకర్తలతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇన్నాళ్ళు నియోజకవర్గంలో కాంగ్రెస్ ద్వారా ప్రజల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నట్టు తెలిపారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు శ్రేయోభిలాషుల కోరిక మేరకు పోటీకి నిర్ణయించుకున్నట్టు స్పష్టం చేశారు. అధిష్టానం తనను గుర్తిస్తుందని ఇప్పటి వరకూ ఎదురు చూస్తున్నట్టు వెల్లడించారు.

శంకర్‌పల్లి మండలంలోని లక్ష్మారెడ్డిగూడ గ్రామంలో కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ గ్రామ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించింది. అనంతరం యువకులు పెద్ద ఎత్తున కేక్‌కట్ చేసి రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ-శంకర్‌పల్లి

సబితమ్మ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి : జడ్పీటీసీ



నవతెలంగాణ-కందుకూరు

సబితమ్మ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమిష్టి కృషితో ముందుకు సాగాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ వత్తులు అనితా శ్రీనివాస్ ఆధ్వర్యంలో సబితమ్మకు ఓటేసి, కారును గెలిపిద్దామని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి మాట్లాడుతూ పులిమామిడి గ్రామంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం దావత్‌గూడా తండా, బంజారాతండా, మురళినగర్ గ్రామాల్లో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్, గంగాపురం లక్ష్మి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ దేవి పాండు , మాజీ వైస్ ఎంపీపీ సంధ్యాదామోదర్‌గౌడ్, పులిమామిడి ఇన్‌చార్జి ఎంపీటీసీ గుండాల సురేష్, ఎస్సీ, ఎస్టీ సెల్ కందుకూరు మండలం నాయకులు చిర్ర సాయిలు, ఎస్టీ సెల్ అధ్యక్షులు సభవతు లచ్చా నాయక్, కందుకూరు మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్ రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు సోలిపేట అమరేందర్ రెడ్డి, సర్పంచ్ మంద సాయిలు, సర్పంచ్ సభావాత్ సుమన్ నాయక్, విడుదల శ్రీదేవి, రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్టల పాండు, డైరెక్టర్ పొట్టి ఆనంద్, నియోజకవర్గం యువ నాయకులు ఢిల్లీ శ్రీధర్, మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్ రెడ్డి, కాకి రవీందర్ స్పోర్ట్స్ కన్వీనర్ వెంకటేష్, గండు నరసింహ, యువ నాయకులు కత్తుల వెంకటేష్, ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, యువ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
గురువారం | నవంబర్ 09 2023 | www.navatelangana.com

'మా మద్దతు రోహిత్ రెడ్డికే'



నవతెలంగాణ-తాండూర్ రూరల్

తమ మద్దతు ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికేనని తాండూరు మండలం ఎల్మకన్నకు చెందిన మైనార్టీలు అన్నారు. బుధవారం రోహిత్ రెడ్డి నివాసానికి వెళ్లి కండువా కప్పుకొని మద్దతు పకరిస్తున్నట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా.. మజీద్లకు, దర్గాలకు పెద్ద ఎత్తున నిధులు ఇచ్చిన ఘనత రోహిత్‌రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ ఉపాధ్యక్షుడు ఎండి శంషోద్దిన్, మైనార్టీ సంఘం మండలాధ్యక్షులు హసన్ పటేల్, సీనియర్ నాయకులు గొవన్‌పల్లి షేబ్బీర్ ఆహేమద్, తదితరులు పాల్గొన్నారు.

తాండూరులో 5 నామినేషన్లు

- ఇప్పటివరకూ13 నామినేషన్లు దాఖలు
- ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు
- బీఆర్ఎస్ నుంచి రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి మనోహార్ రెడ్డి నామినేషన్





నవతెలంగాణ-తాండూరు

తాండూరు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బుధవారం తాండూరులో బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బీఎస్పీ నుండి బోయిని చంద్రశేఖర్, అలియన్స్ ఆఫ్ డెమొక్రాటిక్ రీ ఫోర్స్ పార్టీ నుండి అజయ్‌రెడ్డి, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు ఆనంద్ కుమార్, మాన్యల నుండి నామినేషన్ల స్వీకరించినట్లు తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం 5 నామినేష్లు వేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 13 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్ రావు తెలిపారు. కాంగ్రెస్ నుంచి మనోహార్ రెడ్డి, బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, బీఎస్పీ నుంచి బోయిని చంద్రశేఖర్, డీఎస్పీ నుంచి గౌరి శ్రీశైలం, అలియాన్స్ డెమొక్రటిక్ రిఫోర్స్ పార్టీ అజయ్ రెడ్డి, స్వతంత్రులుగా మహమ్మద్ రిజ్వాన్, శ్రీ గోపాల్, బీ.రాములు, జైసింగ్, రాథోడ్ ఆనంద్, ఆనంద్ కుమార్, మాన్యలు నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.

నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు



- నాటు సారా తయారు చేసినా విక్రయించినా కఠిన చర్యలు
- ఎస్సై కాశీనాథ్

నవతెలంగాణ-పెద్దేముల్

నాటు సారా గుడుంబా తయారుచేసినా విక్రయించినా సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని ఎస్సై కాశీనాథ్ హెచ్చరించారు. బుధవారం జిల్లా ట్రాన్స్ ఫోర్స్ పోలీసుల సమాచారం మేరకు నాటు సారా తయారు కేంద్రాలపై ఎస్సై కాశీనాథ్ దాడులు నిర్వహించారు. పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో గ్రామానికి చెందిన చవాన్ రాంజీ నాటు సారా గుడుంబా తయారుచేసిన కేంద్రంపై ఎస్సై కాశీనాథ్, ట్రాన్స్ ఫోర్స్ పోలీసులు సురేష్, రమేష్ రాథోడ్ దాడులు నిర్వహించి, 12 లీటర్ల గుడుంబా సారాను స్వాధీనం చేసుకొని, 250 లీటర్ల బెల్లం పానకాని పారబోశారు. నాటు సారా తయారు చేస్తున్న చవాన్ రాంజీ అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కాశీనాథ్ మాట్లాడుతూ...ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి, పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాటు సారా తయారు చేస్తున్న చవాన్ రాంజీ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాశీనాథ్ వెల్లడించారు.

తెలంగాణలో అధికారం కాంగ్రెస్‌దే



- 6 గ్యారెంటీ పథకాలతో బడుగుల జీవితాలలో వెలుగులు
- పరిగి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-కుల్కచర్ల

తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టబోతుందని డీసీసీ అధ్యక్షుడు పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల్కచర్ల మండలానికి చేరుకున్న ఆయనకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి స్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాకు చేరుకుని అంబేద్కర్, వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిధిలోని చెల్లాపూర్ హన్యా నాయక్ తండా సాల్వీడ్, ఘనపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలను వివరించి అధికారంలో వస్తే అన్ని వర్గాలకు మేలు చేకూరుతుందన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు ఓటు వేసి రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, మండలాధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, పీసీసీ నాయకులు రాములు, మాజీ ఎంపీపీ శాంతి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, కనకం మొగులయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అంతారం సర్పంచ్ కృష్ణ, జలీల్, ఘనపూర్ మాజీ సర్పంచ్ శ్రీను, లేగల శీను, బాలకృష్ణ భాను తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి మండలంలో కేంద్ర బలగాల కవాతు



నవతెలంగాణ-మర్పల్లి

పోలీస్‌వారి ఆధ్వర్యంలో కేంద్ర బలగాల సహకారంతో మండల కేంద్రంతో పాటు పట్లూర్, పంచలింగాల్, సిరిపురం గ్రామాల్లో బుధవారం పోలీస్ కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో మోమిన్‌పేట్ సీఐ ఆంజనేయులు, ఎస్సై శ్రీధర్‌రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు భయభ్రాంతులకు గురికాకూడదన్నారు. ప్రలోభాలకు ఎవరైనా గురి చేస్తే తనను గాని లేదా ఎస్సై శ్రీధర్ రెడ్డిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఆనంద్ అన్న గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం



- ఎంపీటీసీ బందయ్య

నవతెలంగాణ-కోట్‌పల్లి

వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని జిన్నారం ఎంపీటీసీ బందయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో వికారాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం అందరం కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో తెలిపారు. కార్యక్రమంలో పురుషోత్తం, వంశీ, శ్రీను, నందు, ఉషన్, నరేష్, గ్రామస్తులు తదితరులున్నారు.

కొప్పుల మహేష్ రెడ్డి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఎలక్షన్ రిటర్నింగ్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయ కుమారికి 2 నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్‌కు ముందు వికారాబాద్‌లోని అనంత పద్మనాభ స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లి గిరిజాదేవితో దీవెనలు అందుకుని నామినేషన్ వేశారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. 10 ఏండ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారన్నారు. ప్రస్తుతం మస్తున్న సర్వేలన్నీ బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కిలోల గంజాయి పట్టివేత



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో 4 కిలోల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పరిగి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం 7వ తేదీ సాయంత్రం ఒక వ్యక్తి బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ చౌరస్తా దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్నాడని సమాచారం వచ్చింది. సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా బ్యాగులో ఏదో వాసన రావడంతో తనిఖీ చేశారు. 4 కేజీల గంజాయి ఉంది. ఆ గంజాయిని స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని విచారించగా అతని పేరు చిన్న లచ్చి శ్రవణ్ కుమార్ అని, వికారాబాద్ మండలం, సిద్దులూరు గ్రామం అని తెలిపాడు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారని ఎస్ఐ తెలిపారు.

నామినేషన్ దాఖలు చేసిన మారుతి కిరణ్ భూనేటి



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఎలక్షన్ రిటర్నింగ్ కార్యాలయంలో బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి విజయకుమార్‌కు అందజేశారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ సర్పంచులు



నవతెలంగాణ-పరిగి

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని టీఆర్ఆర్ నివాసంలో మండలం పరిధిలోని 5 గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బొంపల్లి సర్పంచ్ కోళ్ల సురేష్, దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య సాగర్, గొడుగొనిపల్లి సర్పంచ్ అమృతమ్మ ఆంజనేయులు, కిష్టాపూర్ సర్పంచ్ సత్యమ్మ నరసింహులు, మైలారం సర్పంచ్ రాజునాయక్, దిర్సంపల్లి మాజీ ఎంపీటీసీ హన్మనాయక్, వారి అంచర్లకు రామ్మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ..పార్టీ 6 గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కాంగ్రెస్‌కు అధిక మెజార్టీ



- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్

నవతెలంగాణ-పెద్దేముల్

మండలం కాంగ్రెస్ కంచుకోటని, కాంగ్రెస్‌కు అధిక మెజార్టీ వస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, గ్రామ కమిటీ అధ్యక్షులు డివై, నర్సింలు, కాంగ్రెస్ 6 పథకాలపై ఇంటింటా అవగాహన కల్పించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాండూరు ఏ బ్లాక్ సెక్రెటరీ మినాజ్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్, వార్డు సభ్యులు ఫయాజ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు కోహీర్ రవిశంకర్, ఆనందచారి, పెంటప్ప ,మల్లప్ప, సామెల్, రాజు, మొజీబ్, రవి నాయక్, ఇక్బాల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి పలువురు బీజేపీ నాయకులు



నవతెలంగాణ-ధారూరు

హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలం బీజేపీ జనరల్ సెక్రెటరీ ఆశమోళ్ళ శివమణి గౌడ్, ముసలిగళ్ళ నాగరాజు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ రాష్ట్రంలో అధికారం చేపట్టడం కష్టమని బీజేపీ రాష్ట్రంలో పతనమైందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలతో ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. మాజీ పిఏసిఎస్ చైర్మన్ చైర్మన్, వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వికారాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చైర్మన్ గౌరవ జైదుపల్లి హనుమంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని కొత్లాపురం గ్రామంలో బుధవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-మర్పల్లి**

తాండూరులో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి





నవతెలంగాణ-తాండూరు

రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌కు తాండూరు ప్రజలు గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలోని వివిధ వార్డుల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనకు ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో తాండూరులో పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేరన్నారు. ప్రజా సొమ్ముతో కేసీఆర్ మాత్రం భవనాలు నిర్మించుకున్నారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రావుఫ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ శ్రేణులు





నవతెలంగాణ-కుల్కచర్ల

ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ గ్రామానా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బృంగి హరికృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. మహేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బృంగి శ్రీశైలం, మాజీ అధ్యక్షులు సత్తయ్య గౌడ్, కాంగారి ఆంజనేయుల, ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ల వెంకటయ్య, వెంకట్ రాములు లొడ్డ నరసింహ, చందర్, జంగం సిద్దయ్య, హబీబ్, గోపాల్, సత్తయ్య, లక్ష్మయ్య, సత్తయ్య, జానీ, ఎన్ మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నాగని బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పీరంపల్లి, ముజాహిద్‌పూర్, సాల్వీడ్, చాపలగూడెం, కుస్మ సముద్రం, గ్రామాల్లో జోరుగా ప్రచారం...

మండలం పీరంపల్లిలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ముజాహిద్‌పూర్‌లో ఎంపీటీసీ విజయలక్ష్మి వెంకటేష్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్, సాల్వీడ్‌లో పీఏసీఎస్ డైరెక్టర్ కొండయ్య ఆధ్వర్యంలో చాపలగూడెంలో సర్పంచ్ గండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కుస్మ సముద్రంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, యువ నాయకుడు ప్రసన్న, ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

రామ్మోహన్ రెడ్డి తరపున మేఘనా రెడ్డి నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి తరపునుండి ఆయన కూతురు మేఘన రెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయ కుమారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..వికారాబాద్ జిల్లా ప్రజలు రేవంత్‌రెడ్డి సీఎం కావాలని కోరుకుంటున్నారని అన్నారు. భారీ మెజారిటీతో రేవంత్ రెడ్డితో పాటు జిల్లాలోని 4 స్థానాలు గెలుచుకుంటామాన్నారు. డిసెంబర్ 9వ తేదీని సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా 6 గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం



- ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం అని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం పరిగి మండల పరిధిలోని రంగాపూర్, మాదారం, పోల్కంపల్లి, నరసయ్యగూడ గ్రామాల్లో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. నేడు సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అరవింద్ రావు, జడ్పీటీసీ హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మాదారం సర్పంచ్ రాములు, పోల్కంపల్లి సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాదారం సర్పంచ్ విజయ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజు నాయక్



నవతెలంగాణ-ధారూరు

ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజు నాయక్ అన్నారు. మండల పరిధిలోని మోమిన్ కుర్దు, నాగారం, చింతకుంట, హరిదాసుపల్లి, ధారూరు స్టేషన్ పరిధిలోని గ్రామంలో గ్రామ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. అధ్యక్షులు మాజీ అధ్యక్షులు వివిధ గ్రామాల గ్రామాధ్యక్షులు పార్టీ కార్యకర్తలున్నారు.

డాక్టర్ ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



- వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం
- బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-బంట్వారం

డాక్టర్ ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేశం అన్నారు. ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో బుధవారం బంట్వారానికి చెందిన 20 మంది యువకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో ఎంపీ రంజిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేను భారీ మెజారిటీ గెలిపించాలన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడంగల్

టీపీసీసీ అధ్యక్షులు, మల్కాజ్గిరి ఎంపీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్‌లో ఎంపీ రేవంత్ రెడ్డి నివాసంలో బుధవారం సర్పంచ్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్‌ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మల్లేష్, జూనియర్ కృష్ణంరాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.







ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ గల్లంతే

- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- కేసీఆర్ సర్కార్‌కు చరమగీతం పాడటం ఖాయం
- సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
- ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం
- కాంగ్రెస్‌లోకి ఇ.పట్నం మున్సిపల్ కౌన్సిలర్లు బర్ల మంగ జగదీశ్వర్

నవతలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ గల్లంతేనని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. కేసిఆర్ సర్కార్‌కు చరమగీతం పాడటం ఖాయమన్నారు. అవినీతి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ బర్ల మంగ జగదీశ్వర్ దంపతులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై తమ కార్యకర్తలతో, అనుచరులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో చేరారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను, అరాచకాలను ప్రజలకు వివరించాలని కోరారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. బీఆర్ఎస్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని గుర్తు చేశారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. 25రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. పార్టీలో చేరిన వారు కష్టపడి పనిచేస్తే పదవులు వాతంటత అవే వెతుక్కుంటూ వస్తాయని అన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బర్ల జగదీశ్వర్ మాట్లాడుతూ...పట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డినీ ఓడించేందుకు తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో మల్ రెడ్డి రంగారెడ్డికి మద్దతుగా గడపగడపకు వెళ్లి విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ చేస్తున్న మోసాలను అరాచకాలను ప్రజలకు వివరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం తాను నిరంతరం శ్రమిస్తానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు, కౌన్సిలర్ ఆకుల మమత, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల నందు, మాజీ సర్పంచ్ కప్పరి లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

కడ్తాల్‌లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో బాణసంచా కాల్చి కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అయిన రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ప్రజల ఆశీస్సులతో రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎక్బాల్ పాషా, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్



నాయక్, సీనియర్ నాయకులు హన్మా నాయక్, మల్లయ్య, వేణు పంతులు, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రాజేష్, రాజేందర్ గౌడ్, విజయ్ రాథోడ్, భాను కిరణ్, రవి, ప్రవీణ్ గౌడ్, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అండగా ఉంటా







- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కసిరెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే అని అండగా ఉంటానని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని కడ్తాల్ ఆమనగల్ మండలాలతో పాటు ఆయా గ్రామాల్లో నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ తదితరులుతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు విజయ తిలకం దిద్దుతూ మంగళహారతులతో కసిరెడ్డి నారాయణరెడ్డిని ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

రేపు రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్ నాయక్, నాయకులు వేణుపంతులు, జంగయ్య, హన్మా నాయక్, భాస్కర్ రెడ్డి, జాంగిర్ అలీ, బిక్షపతి, గోపాల్ రెడ్డి, రాజేష్, శ్రీశైలం, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు 120 మంది కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎస్టీ సెల్ శ్రీధర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, లింగం, కృష్ణ, రవి, జగన్ రెడ్డి, నర్సిరెడ్డి, మల్లేష్, గోపి, శ్రీను, పర్వతాలు, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపు నాదే..

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



వచ్చే ఎన్నికల్లో నాల్గోసారి గెలిచేది తానేనని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మంచాల, యాచారం, ఇబ్రహీం పట్నం, అబ్దుల్లాపూర్‌మెట్ మండ లాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎన్ని కుట్రలు పన్నినా వారి నూకలు చెల్లవన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యధికంగా నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకే అందాయన్నారు. రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఆసరా పింఛన్లను అత్యధికంగా అందజేస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ మాత్రమేనన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ చేతిలో పెట్టి మరోసారి మోస పోవద్దన్నారు. మళ్లీ కరెంటు కోతలతో వ్యవసాయరంగాన్ని దివాళా తీసుకోవద్దన్నారు. రైతు సంక్షేమాన్ని కోల్పోవద్దన్నారు. మరోసారి నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కడతారన్నారు. ప్రజలపై పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎన్నికలప్పుడే వచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దన్నారు. మోస పూరిత మాటలను నమ్మోదన్నారు. కార్యక్రమంలో నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, చీరాలరమేష్, బుగ్గరాములు, ఏఎంసీ చైర్మన్ చంద్రయ్య తదితరులున్నారు.



'దళిత, గిరిజనుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం'

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ఓటర్లకు వివరించినట్టు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎత్తిచూపుతూ అధికార పార్టీపై విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మెరుగైన పాలన అందిస్తామని తెలిపారు. దళిత గిరిజనుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీటీసీ అంబాజీ , ఉప సర్పంచ్ అజీజ్, అశోక్ గుప్తా, చర్ల వెంకట్ రెడ్డి, ఎన్ఎమ్ వెంక రెడ్డి, బోయ నరసింహ, మైనార్టీ అధ్యక్షుడు మండల ఎండి ఆరిఫ్, లింగం యాదవ్, లక్ష్మణ్, అశోక్, చోటు, నజీర్, గణేష్, శివ , విష్ణు ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొత్తూరు

ఇవాళ్ల ఇటు..రేపు ఎటో

ఎన్నికలు మరో 21 రోజులకు జరగనున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించి ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. ఇక సమరమే మిగిలింది. ఈ క్రమంలో కులాల వారీగా మద్దతును కూడగట్టే ప్రయత్నాల్లో నేతలు తలమునకలయ్యారు. వివిధ వర్గాలను ప్రసన్నం చేసుకునేందుకు పాట్లు పడుతున్నారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తున్నారు. ఇటువారు అటు.. అటు వారు ఇటు అన్నట్టుగా కప్పదాట్లు కొనసాగుతున్నాయి. ఓటింగ్ సమయం సమీపిస్తుండటంతో గ్రామాలు, పట్టణ వీధుల్లో పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. కులాలు, కుల సంఘాల వారీగా కలుస్తున్నారు. విజయాన్ని సాధించేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదలడం లేదు. ప్రాంతం, కులం, వర్గం, యువత, మహిళలు.. ఇలా అనేక కోణాల్లో ఎవరు ఎంత మేరకు ప్రభావితం చేస్తారో అంచనాలు వేసుకుంటున్నారు.

- అటువారు ఇటు.. ఇటువారు అటు
- కులాల మద్దతుకు నేతల పాట్లు
- జోరందుకున్న పార్టీ ఫిరాయింపు లు
- పోటీపడి చేర్చుకుంటున్న నాయకులు
- ఇబ్రహీంపట్నం సెగ్మెంట్‌లో వేడెక్కిన ఎన్నికల ప్రచారం





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నియోజకవర్గంలోని 3లక్షల10వేల మంది ఓటర్లున్నారు. వీరిలో బీసీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలు కీలకంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాలు, కులసంఘాలను ప్రత్యేకంగా కలుస్తూ మద్దతు కూడగటుకుంటున్నారు. ఆయా వర్గాల్లోని ముఖ్య నాయకులను పురమాయిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాదయాత్రలు, పల్లె పల్లెనా సభలు, ఊరేగింపులు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళ కుల సంఘాలతో సమావేశం అవుతున్నారు. అధికారంలోకి రాగానే సంఘాలకు ప్రభుత్వ పరంగా స్థలాలు కేటాయిస్తామని, భవనాలు నిర్మిస్తామని, సంక్షేమ పథకాలలో ప్రాధాన్యం ఇస్తామని హామీలను ఇస్తున్నారు. రాత్రి వేల విందులు ఏర్పాటు చేస్తున్నారు.

కప్పదాట్లకు ప్రోత్సాహం..

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది కప్పదాట్లు ఎక్కువ అయ్యాయి. అటు వారు ఇటు.. ఇటు వారు అటు అన్నట్టుగా కండువాలు మారుతున్నాయి. రాత్రికి రాత్రి పార్టీ ఫిరాయింపులు పెరుగుతున్నాయి. ఓవైపు బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంటే, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్ ప్రోత్సహిస్తుంది. ఈ రోజు ఒక పార్టీలో ఉన్నవారు రేపు ఏ పార్టీలో చేరుతారో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. గెలుస్తున్నామన్న హైప్‌లను క్రియేట్ చేసేందుకు రాజకీయ పార్టీలు తన ఎన్నికల ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. అధికార పార్టీకి చెందిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కపరి స్రవంతి గత నెల రోజుల క్రితమే కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఇక తాజాగా బీఆర్ఎస్ కౌన్సిలర్ భాను, బర్ల బంగా జగదీశ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇక త్వరలోనే మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా అధికార పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో చెందిన క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తలను అధికార పార్టీలో చేర్చుకుంటుంది. పట్టున్న నాయకులను ప్రోత్సహిస్తుంది.

కళాకారులతో విస్తృత ప్రచారం..

ప్రత్యేకంగా తయారు చేయించిన ప్రచార రథాలతో కళారూపాలతో హోరెత్తిస్తున్నారు. ఇంటింటి ప్రచారాన్ని చేస్తూ తమ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను వేడుకుంటున్నారు. అయితే అధికార పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల కేంద్రంగా ప్రచారాన్ని కొనసాగిస్తుంది. కాంగ్రెస్ మాత్రం గ్రామీణ ప్రాంతాల్లో ప్రాధాన్యత కలిగిన నాయకులను పార్టీలో చేర్చుకుంటూ గెలుస్తున్నామన్న హైపులు క్రియేట్ చేస్తుంది. దాంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే రాజకీయం తారాస్థాయికి చేరింది. మరోవైపు అభ్యర్థుల తరపున వారి అనుచరులు, కుటుంబ సభ్యులు నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నోముల దయానంద గౌడ్ తమ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్ల కార్యక్రమానికి కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాద్‌పాండే, మహారాష్ట్ర ఎమ్మెల్య సందీప్ దుర్వే, కర్నాటక రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి రాజేష్‌కుంటూర్ హాజరయ్యారు. భారీ జన సందోహం మధ్య ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కళాకారులతో హోరెత్తించారు. తమ నామినేషన్లను దాఖలు చేశారు. మరోవైపు ఈ నెల 9న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అధికారికంగా నామినేషన్లు వేయనున్నారు. ఇప్పటికే బీఎస్పీ అభ్యర్థి సైతం నామినేషన్ దాఖలు చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థి పి. యాదయ్య ఈ నెల 10వ తేదీన నామినేషన్ వేయనున్నారు నామినేషన్ అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో మరింత ప్రచార హోరుతో ముందు కెళ్లనున్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించాలి

- సమన్వయంతో పని చేయాలి
- ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతీ హోలీకేరీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి జిల్లాలో ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ బృందాలతో పాటు, ఇతర బృందాలు ఇంకా వేగవంతంగా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భారతి హోలీకేరీ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న బృందాలతో ఎన్నికల నియమావళి అమలు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్లు పూర్తయిన తర్వాత ఫిర్యాదులు పెరిగే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని బృందాలన్నీ చురుకుగా ఉండటమే కాకుండా, వారి పనిని ఇంకా వేగవంతం చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన, అక్రమంగా తరలించే డబ్బు, మద్యం వంటి వాటిని అరికట్టేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టి, వీఎస్‌టీ బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రతి బృందం ప్రతిరోజూ ఎన్ని వాహనాలు తనిఖీ చేస్తున్నదని, ఎన్ని సీజ్ చేస్తున్నది అలాగే ఎంత మద్యం, డబ్బు సీజ్ చేస్తున్న అంశాలన్నింటిని సమీక్షిస్తామన్నారు. నామినేషన్లు పూర్తయిన తర్వాత ఇంకా కంప్లైంట్స్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఈ బృందాలన్నీ మరోసారి వారి పనితీరును సమీక్షించుకుని ఇంకా వేగవంతంగా చేయలన్నారు. బృందాలు ఎప్పటికప్పుడు ఎక్కడ పని చేస్తున్న విషయాన్ని జీపీఎస్ ట్రాక్ సిస్టం ద్వారా తెలుసుకుంటామన్నారు. సీజర్ టీం ఇంకా క్విక్‌గా రెస్పాండ్ కావాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఛైర్మన్ జడ్పీ సీఈఓ దిలీప్ కుమార్, ఎమ్‌సీసీ నోడల్ అధికారి సౌమ్య, డీసీఓ ధాత్రి దేవి, పోలీస్ టీం, ఎక్సైజ్ టీం, ఇన్ కం టాక్స్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, బీఆర్ఎస్‌ను ఇంటికి పంపడమే లక్ష్యంగా ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం భారీ జన సంద్రోహం మధ్యన వీర్లపల్లి శంకర్ నామినేషన్ వేయడానికి బయలుదేరి వెళ్లారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ అనంతరం మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో పాలకుల దోపిడీ దౌర్జన్యాల నుండి విముక్తి కల్పిస్తామని అన్నారు. షాద్ నగర్‌కు ముగ్గురు ఎమ్మెల్యే లు పోయి ఒక్క ఎమ్మెల్యే రావాలని ఎద్దేవా చేశారు. నా పై అభిమానంతో నేను నామినేషన్ వేస్తున్నాని తెలిసి ఉదయం నుండి నాకోసం స్వచ్ఛందంగా వచ్చిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి తెలంగాణలో జరిగిందని, తొమ్మిదేండ్లలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు కుర్చీల కోట్లాట తప్ప ఇంకో ధ్యాస లేదని అన్నారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రం అంధకారం కావడం ఖాయమని, ఇంత అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని మళ్ళీ వెనక్కి నెట్టొద్దని తెలిపారు. ప్రజలంతా ఆలోచించి తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాల్ నాయక్,సీనియర్ నాయకులు రామకృష్ణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన జైపాల్ యాదవ్

నవతెలంగాణ-ఆమనగల్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం కల్వకుర్తి బీఆర్ఎస్ ఇన్‌చార్జి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకు ముందు ఆయన పద్మానగర్ కాలనీలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ వైస్ చైర్మెన్ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్, జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్, విజితా రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మెన్ ఎడ్మ సత్యం, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.







ఊపందుకున్న నామినేషన్లు





- బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ నామినేషన్
- నేడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్లు
- రేపు సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్
- నామినేషన్లకు రేపే చివరి రోజు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సాధారణ ఎన్నికలకు నామినేషన్ల జోరు పెరిగింది. రెండు రోజులే గడువు ఉండటంతో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి తమ నామినేషన్లను గురువారం వేయనున్నారు. ఇక శుక్రవారం సీపీఐ(ఎం) అభ్యర్థి పి యాదయ్య నామినేషన్ వేయనున్నట్టు ప్రకటించారు. ఈ నామినేషన్ ప్రక్రియలకు భారీగా ర్యాలీలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ముందుగా ఆయా ఎన్నికల కార్యాలయాల వద్ద సమీకరణ చేసి అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కు నివాళులర్పించిన అనంతరం భారీ జన సందోహంతో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీలు నిర్వహించనున్నారు. అనంతరం నామినేషన్ వేయనున్నారు. అందుకు నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజలను సమీకరించడానికి జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజలను తరలించడానికి ప్రయివేటు వాహనాలకు ఫుల్ గిరాకీ పెరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లకు సుమారు యాభై వేలకు పైగా జన సమీకరణ చేయనున్నట్టు తెస్తుంది.

ఐదు నామినేషన్లు దాఖలు..

బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ తమ నామినేషన్ ను బుధవారం సమర్పించారు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే, మహారాష్ట్ర ఎమ్మెల్యే సందీప్ దుర్వేతో కలిసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డికి అందజేశారు. కాగా ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు బుధవారం తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి తరఫున ఆయన కుమారుడు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. బీఎస్పీ అభ్యర్థి గోరిగె మల్లేష్ రెండు సెట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి కొత్త శంకర్ రెడ్డి తమ నామినేషన్ పత్రాను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయినప్పటి నుండి బుధవారం వరకు 14 నామినేషన్లు దాఖలయ్యాయి. నేడు, రేపు మరిన్ని నామినేషన్లు వేయనున్నారు.

11న మాదిగల విశ్వరూప మహాసభ

నవతెలంగాణ-తలకొండపల్లి

ఈ నెల 11న నగరంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కిరణ్ పూలే మాదిగ పిలుపునిచ్చారు. మహాసభకు సంబంధించిన పోస్టర్లను మండల కేంద్రంలో బుధవారం ఆవిష్కరించారు. విశ్వరూప మహాసభకు పెద్దఎత్తున్న తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీలో ఉన్న 59 కులాలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకాష్ మాదిగ, మహేష్ మాదిగ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయం
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం రేవంత్ రెడ్డి నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు ఎంపీ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్న ఎంపీ రేవంత్ రెడ్డి ఆయుష్, ఆరోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీగా, జనం మెచ్చిన నేతగా, కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ, ఆయన చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించాలని ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో ఒక నూతన ఉత్తేజం వెల్లివిరుస్తుందని అన్నారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్యను అభినందించారు. రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని బాల్ రాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ వీరేశ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, శ్రీను, తదితరులు ఉన్నారు.



యాదగిరిగుట్టలో మహిళలు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆమనగల్

కడ్తాల్ మండలంలోని పోచమ్మగడ్డ తాండాకు చెందిన మహిళలు పలువురు యాదగిరి గుట్ట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు బీక్యా నాయక్ నేతృత్వంలో తాండాకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బుధవారం ఉదయం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలవాలని, ముఖ్యమంత్రి కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని వారు స్వామివారిని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో శారదా, దేవి, లక్ష్మీ శాంతి, ప్రమీల, సోనా, అనిత, బుజ్జి, లాలి, సక్రి, కవిత, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో ఐదు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-షాద్‌నగర్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో షాద్‌నగర్ పట్టణంలో బుధవారం ఐదు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి వీర్లపల్లి శంకర్, బిజెపి నుండి అందె బాబయ్య, ధర్మ సమాజ్ పార్టీ నుండి మంచాల భిక్షపతి, ఇండిపెండెంట్‌గా మఠం శశిధర్, విఆర్పీ పార్టీ నుండి ఎస్ వినయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు కు అందజేశారు. మంగళవారం అధికార పార్టీకి చెందిన అంజయ్య యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం నాటికి షాద్ నగర్ లో ఆరు నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు తెలిపారు.



బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య నామినేషన్ దాఖలు

- హాజరైన కేంద్ర జల వనరుల శాఖ మంత్రి శర్వానంద్ సోనోవాల్

నవతెలంగాణ-షాద్‌నగర్

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందెబాబయ్య నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం అందెబాబయ్య నామినేషన్ కు పదివేల మందికి పైగా బిజెపి అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఏబీ కాంప్లెక్స్ నుండి భారీ ర్యాలీతో బయలు దేరిన ఆయన షాద్‌నగర్ ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన అభిమానులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావుకు అందజేశారు.

బీజేపీతో అభివృద్ధి : కేంద్ర జల వనరుల శాఖ మంత్రి శర్వానంద్ సోనోవాల్

బిజెపి ద్వారానే అభివృద్ధి జరుగుతుందని కేంద్ర జల వనరుల శాఖ మంత్రి శర్వానంద్ సోనోవాల్ అన్నారు. దేశం బిజెపి ద్వారానే అభివృద్ధి జరిగిందని తెలంగాణలో బిజెపికి ఒక్కసారి అధికారం ఇవ్వాలని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాల చారి తదితరులు పాల్గొన్నారు.



ధర్మ సమాజ్ పార్టీ నుంచి భిక్షపతి మహరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు కు నామినేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాకేష్ మహరాజ్, శివ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-షాద్‌నగర్

డబుల్ ఇంజిన్ సర్కారే వస్తుంది

- కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండే
- బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ నామినేషన్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారే వస్తుందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రా నాథ్ పాండే అన్నారు. ఇబ్రహీంపట్నం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండేతో పాటూ, కర్ణాటక ఎమ్మెల్యే సందీప్ ప్రభాకర్ పాండే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నట్టు చెప్పారు. ఇబ్రహీంపట్నంలో దయానంద్‌గౌడ్ గెలుపుతో కమలం వికాశిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ నాయకులను ప్రకటించామని చెప్పారు. నరేంద్ర మోదీ నాయత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని జోష్యం చెప్పారు. ఇబ్రహీంపట్నం బీజేపీ అభ్యర్థి నోముల దాయనంద్‌గౌడ్ ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడని, ఆర్టీసీ యూనియన్ కార్మిక నాయకునిగా పనిచేశారన్నారు. గ్రామ సర్పంచ్ నుండి ఎమ్మెల్యే స్థాయి ఎదిగిన వ్యక్తి దాయనంద్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నడుస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, దన్నే భాషయ్య తదితర నాయకులున్నారు.



కాంగ్రెస్‌కు పెరుగుతున్న మద్దతు

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని మెదక్ పల్లి, పడమటి తండా తాళ్లగుట్ట తండా ఎడవెల్లి చుక్కాపూర్ గ్రామాల నుండి 40 మంది భారీ ఎత్తున అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్సీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌లో నూతనంగా చేరిన ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా కృషి చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పల్లెపల్లేనా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని సూచించాలన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ కే.నరసింహ, బాల్ జంగయ్య, చంద్రయ్య, అశోకు, నందు, విష్ణు, యాదయ్య, లక్ష్మయ్య బలరామ్, శ్రీను, రాములు, రాజు, జంగయ్య అంజయ్య, సాయి ఆయా గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్ లో ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆమనగల్



కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మండ్లి రాములు ఆధ్వర్యంలో బుధవారం ఆమనగల్ పట్టణంలో టీపీసీసీ చీఫ్ ఎనుముల రేవంత్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పార్టీ నాయకులు, రేవంత్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి కేక్ చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా మండ్లి రాములు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా వారిని వెన్నంటి ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ దేశ వ్యాప్తంగా అనేక మంది అభిమానులను సంపాదించుకున్న మహెూన్నత వ్యక్తి రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండ్లి రాములు రియల్ ఎస్టేట్ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, రాంనుంతల మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, కాలే మల్లయ్య, మైసయ్య, విజయ్ రాథోడ్, పర్వతాలు, కిషన్, రవీందర్, పత్య, లక్ష్మణ్, చంద్రు, మల్లేష్, రాంజ్య, శ్రీధర్, కుమార్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

కాంగ్రెస్ మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో బుధవారం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తో కలిసి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను రేవంత్ రెడ్డి మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో కడ్తాల్ మండల అధ్యక్షులు సబావత్ బిచ్యా నాయక్, సీనియర్ నాయకులు ఖలీల్, ధనుంజయ్య, కష్ణ నాయక్, ఖాదర్, అలీం, బాబా, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, ఖాదర్, రహీం, శ్రీధర్, సురేష్ నాయక్, రవి, మహేష్, ఎక్బాల్, శ్రీను, జహాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ గడ్డ..కాంగ్రెస్ అడ్డ





- బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడించాలి
- తొండుపల్లి కాంగ్రెస్ సభకెళ్లిన నాయకులు

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల్ తొండుపల్లిల్లో ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు గండిపేట్ మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వేళ్లారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులు క్యాతం అశోక్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు. రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. మోడీ, కేసీఆర్ సర్కారులను చిత్తుగా ఓడించాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేసీఆర్‌కు కళ్లెం వేయాలన్నారు. దొరల పాలనకు చమరగీతం పడే సమయం అసన్నమైందన్నారు. నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సిపాలిటీల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు వెళ్లారు. కార్యక్రమంలో క్యాతం అశోక్‌యాదవ్, రాష్ట్ర నాయకులు దుద్దు కిరణ్‌కుమార్, ముంగి జైపాల్‌రెడ్డి, నాయకులు దేవేందర్, కిరణ్‌కుర్, వినోద్‌కుమార్, జమీల్, సునీల్, శ్రవణ్‌కుమార్, గిరిదర్‌రెడ్డి, మహేందర్ గౌడ్, వేణుగౌడ్, మైలారం ప్రదీఫ్‌కుమార్, గణేష్‌సింగ్, శిశిపాల్‌సింగ్, ధర్మపురి, గంగయ్య, నరేందర్, పెద్దపులి కిషన్, మైలారం శ్రీనివాస్, పులపల్లి కృష్ణారెడ్డి, అంజనేయులు, టీంకురెడ్డి, ముద్దం రామ్, యాదగిరి, అశోక్‌కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ గౌడ్‌ను గెలిపించుకుందాం



- మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా

నవతెలంగాణ-గండిపేట్





అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. గురువారం గండిపేట్ మండలం నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సి పాలిటీల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. నార్సింగి మున్సిపాలిటీ గౌలిదొడ్డిలో చైర్‌పర్సన్ దార్గుపల్లి రేఖాయాదగిరి ఇంటింటి తిరిగి ఓటు కోసం, మంచిరేవుల గ్రామంలో నర్సింహ, వైస్ ఛైర్మెన్ మేకల ప్రవీణ్‌యాదవ్, సహకార సంఘం వైస్ ఛైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గండిపేట్ గ్రామంలో మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ ఆధ్వర్యంలో కో-ఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్, మాజీ సర్పంచ్ గోపాల గణేష్‌కుమార్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ దర్గఖలీజాఖాన్ గ్రామానికి చెందిన యువత ఎమ్మెల్యే సమక్షంల్లో పార్టీలో చేరారు. కోకాపేట్‌లో బీఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు కలిసి ప్రచారం నిర్వహించారు. మణి కొండల్లో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణారెడ్డి, నిలేష్‌దుబె, ఎండీ బషీర్‌బాయ్ సమక్షంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్లు మేకల ప్రవీణ్ యాదవ్, వేంకటేష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావ్, మహేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్లు, హరిశంకర్, రామ్‌యాదవ్, కో ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.









కాంగ్రెస్‌లో గుర్తింపు లేదు

- అవమానాలు తప్ప గౌరవం లేదు
- పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ శంకర్ పటేల్ రాజీనామా
- రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక



నవతెలంగాణ-తాండూరు

తాండూరు కాంగ్రెస్‌లో నేతలకు గుర్తింపు లేకుండా పోయిందని అక్కడ అవమానాలు తప్ప గౌరవం అసలే లేదని ఆపార్టీ తాండూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసిన ఉదయ్ శంకర్ పటేల్ పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన ఉదయం శంకర్ పటేల్ తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తాండూరు కాంగ్రెస్‌లోకి పరిగి ప్రాంత నేతలు చొరబడ్డారని..ఇక్కడి నేతలకు విలువ లేకుండా చేస్తున్నారని ఉదయ్ శంకర్ ఆరోపించారు. కొందరు నేతలు వ్యవహార్‌శైలి కారణంగా కాంగ్రెస్‌లో చాలా మంది నేతలు ఇమడలేకపోతున్నారన్నారు. త్వరలో అనేక మంది నేతలు కాంగ్రెస్‌ను వీడే అవకాశముందన్నారు. ఉదయ్ శంకర్‌కు పార్టీలో సముచిత గౌరవం ఇస్తామని ఆయన సేవలను పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకుంటుందని రోహిత్ రెడ్డి తెలిపారు. ఉదయ్ శంకర్ తోపాటు పల్లె పరమేశ్వర్, ఎద్రమి సిద్రామ్మప్ప, మిట్టబాష్పల్లి శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రాజు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లో చేరారు.

'దాడులు చేస్తే సహించేది లేదు'



నవతెలంగాణ-కొడంగల్

భూగర్భ గనులశాఖ మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కార్యకర్తలతో కలిసి రావులపల్లి గ్రామంపై షాబాద్ నుండి తాండూర్ నుండి రౌడీలను తీసుకువచ్చి దాడికి ప్రయత్నించడం సరికాదని దాడులకు ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి ఎండి. యూసుఫ్, మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. కొడంగల్ మండలం రావులపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి అనుచరులతో కలిసి దాడి చేసేందుకు ప్రయత్నించాడని బుధవారం కొడంగల్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి సొంత గ్రామంలో తన కుమారుడు సర్పంచ్ కావడంతో గ్రామంలో మాజీ సర్పంచ్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స చేసుకొని వచ్చిన తర్వాత పరామర్శించడానికి వెళితే సర్పంచుని వెళ్ళిపో అనడానికి ఎమ్మెల్యేకు ఏ అధికారం ఉందన్నారు. ప్రజాస్వామ్యయుతంగానే ఎన్నికలు జరిగేందుకు కృషి చేయాలని భయభ్రాంతులకు గురి చేస్తామంటే ఎవరూ భయపడేది లేదన్నారు. రేవంత్ రెడ్డి నామినేషన్‌తో నరేందర్ రెడ్డికి భయం పుట్టిందన్నారు. ఓటమి భయంతోనే దాడులకు పునుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డికి మద్దతు తెలిపేందుకు ప్లాట్లు ఇచ్చారని ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ప్రూఫ్ ఉందని ఆరోపిస్తున్నారని చూయిస్తే ప్లాట్ ఆయనకే రాసిస్తామన్నారు. గన్‌మెన్‌లు లేకుండా కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, పట్టణ అధ్యక్షులు నయీం, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దాము, మండల ప్రచార కార్యదర్శి సోమశేఖర్, కౌన్సిలర్ శంకర్ నాయక్, పట్టణ కార్యదర్శి రాము, ఎస్ఎం. గౌసస్, మల్లేష్, వెంకటేష్, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సిగ్నల్‌కు అడ్డంగా ఫ్లెక్సీలు

- సిగ్నల్ లైట్ కనిపించక ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్‌కు ఫ్లెక్సీలు అడ్డంగా పెట్టడంతో ట్రాఫిక్ సిగ్నల్ కనిపించక వాహనదారులు ఇబ్బందులకు గురికాక తప్పడం లేదు. ఫ్లెక్సీలను సంబంధిత ఫ్లెక్సీనిర్వాహకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేసుకున్నందుకు ప్రత్యేకంగా స్టాండ్లను ఏర్పాటు చేసుకోవాలి కానీ అధికారికంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్‌కు ఫ్లెక్సీలు పెట్టుకున్నారు. బస్టాండ్ సమీపంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఏర్పాటుచేసిన ట్రాఫిక్ సిగ్నల్‌కు హోటల్ వ్యాపారి తన స్వలాభాల కోసం ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలు పెట్టడం ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందిగా మారింది. అధికారులు చూస్తున్నప్పటికీ ఏలాంటి చర్యలు చేపట్టకపోవడంతో పలు



అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత అధికారులు దృష్టి సారించి ప్రమాదాలకు కారణమైన వాటి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఏ విధంగా సూచిక బోర్డులకు అడ్డంగా ఏర్పాటు చేసిన హోటల్ వ్యాపారిపై కూడా తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బుధవారం నియోజకవర్గంలోని వివిధ మండలాల బీ జేపీ, కాంగ్రెస్‌ల నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ చేరికలు కొనసాగుతున్నాయి. తాండూరులో భారీ మెజార్టీతో రోహిత్ రెడ్డిని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. యాలాల, బషీరాబాద్, తాండూరు, మండలాల కాంగ్రెస్, బీజేపీ నాయకులు బుధవారం భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య, కమిటీ సభ్యుడు మోహన్ రెడ్డి, సంగెం కలాన్ కాంగ్రెస్ నాయకులు వడ్డే బాస్వరజ్ ఎమ్మెల్యే వెంటరే ఉంటామన్నారు. కార్యక్రమంలో గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బుధవారం బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి డైరెక్టర్ యాదయ్య తదితర నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-మర్పల్లి

మర్పల్లిలో ఘనంగా రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు కోట్‌మర్పల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు.



బీఆర్ఎస్‌లోకి టీడీపీ నాయకులు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని కేఎంఆర్ నివాసంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు పర్షమోని బాబు తన అనుచరులతో పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. మండలంలోని బసిరెడ్డి పల్లి, రంగాపూర్, మాదారం,చిట్యాల్ గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో బి.బాబు, ఆర్.శ్రీశైలం, సుభాన్, దాస్, బి. వెంకటయ్య, బి.చెన్నయ్య, ఎం.సత్యనారాయణ, మహేందర్, ఆంజనేయులు, టి.శ్రీశైలం, యాదగిరి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కుల్కచర్ల

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ వార్డెన్ తల్లోజు చంద్రయ్య సతీమణి చంద్రకళ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం చంద్రకళ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాదరావు పరామర్శించారు. అఖిలభారత గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కుల్కచర్ల మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, బీజేపీ రాష్ట్ర నాయకులు అంజలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుల్కచర్ల

కుల్కచర్ల, చౌడపూర్ మండల కేంద్రాల్లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఈ నెల 11నచలో హైదరాబాద్ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు వై రాములు, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం సలహాదారులు గుండుమల్ల నర్సింలు, ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, జట్టిగల వెంకటయ్య, దండు వెంకట్, వెంకటయ్య ఎమ్మార్పీఎస్ మీడియా కన్వీనర్ బీమ్ భాస్కర్ చౌడపూర్ మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, ఎమ్మార్పీఎస్ నాయకులు తుప్పలి చిన్న వెంకట రాములు ఇప్పాయిపల్లి మొగులయ్య ప్రసాద్, విజయ్‌కుమార్ ఉన్నారు.

స్వతంత్ర అభ్యర్థులు బేరి రామచంద్రయ్య యాదవ్, మల్లేశం గౌడ్ నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఆర్వో ఆఫీస్‌లో స్వతంత్ర అభ్యర్థులైన బేరి రామచంద్రయ్య యాదవ్, మల్లేశం గౌడ్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ విజయకుమారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

'మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు'



నవతెలంగాణ-తుర్కయంజాల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని తుర్కయంజాల్ సహకార సంఘం డైరెక్టర్ సామ సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రొక్కం ప్రభాకర్ రెడ్డి, సామ బాలకృష్ణారెడ్డి, కనకనాల మధు, తదితరులు పాల్గొన్నారు.

ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా వాల్‌మార్ట్ గ్రోత్ సమ్మిట్

- నేటి నుంచి రిజిస్ట్రేషన్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారతదేశం నుంచి వస్తువుల ఎగుమతులు పెంచడమే లక్ష్యంగా వాల్‌మార్ట్ గ్రోత్ సమ్మిట్‌ను న్యూఢిల్లీలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో నిర్వహించనున్నట్టు వాల్‌మార్ట్ సోర్సింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆండ్రియా ఆల్‌బ్రైట్ తెలిపారు. ఈ ఈవెంట్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 9 నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు ఉంటుందన్నారు. వాల్‌మార్ట్ గ్రోత్ సమ్మిట్ కోసం అమ్మకందారులు, సప్లయ్ చైన్ నిపుణులు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఎగుమతి చేయడానికి సిద్ధంగా ఉన్న సరఫరాదారులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు), వాణిజ్య సరఫరాదారులు, సప్లయ్ చైన్ కంపెనీలు వ్యాపారం చేయడానికి అవకాశం ఉన్నాయన్నారు. రెండు రోజుల ఈ ఈవెంట్‌లో భారతీయ కంపెనీలు, యునైటెడ్ స్టేట్స్ నుంచి అనేక డజన్ల మంది వాల్‌మార్ట్ కొనుగోలుదారులు కలిసి ఎగుమతి కోసం తమ ఉత్పత్తులను అంచనా వేస్తారన్నారు. కొనుగోలుదారులు రియల్ టైమ్, ఆన్-ది-గ్రౌండ్ డీల్ అవకాశాలను అందిస్తారని తెలిపారు. 2027 నాటికి భారతదేశం నుంచి సంవత్సరానికి పది బిలియన్ల డాలర్ల వస్తువులను పొందాలనే నిబద్ధతతో వాల్‌మార్ట్ పని చేస్తుందన్నారు. ఈ ఈవెంట్ లక్ష్యం మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఆహారం, తినుబండారాలు, ఆరోగ్యం, సంరక్షణ, సాధారణ సరుకులతో సహ దుస్తులు, బూట్లు, ఇంటి వస్త్రాలు, బొమ్మల ఎగుమతులను పెంచడమేనని తెలిపారు. కంపెనీకి ఉత్పత్తులను ప్రపంచ స్థాయిలో ప్రదర్శించడానికి వనరులు, అవకాశాలను అందించిందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలు, విస్తారమైన మార్కెట్ స్థలాల ద్వారా వాల్‌మార్ట్ ప్రపంచ వృద్ధిలో అమూల్యమైన భాగస్వామి అన్నారు.

అరెకటిక సమస్యలపై ప్రధానికి వినతి



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

అరెకటికల సమస్యలపై హైదరాబాద్‌కు వచ్చిన ప్రధాని మోడీకి వినతిపత్రం అందజేసినట్టు తెలంగాణ అరెకటిక ట్రస్ట్ చైర్మన్ గోలికార్ నర్సింగ్ రావు తెలిపారు. తమ సమస్యలను ప్రధాని దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన పేర్కొన్నారు. తమను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరినట్టు తెలిపారు. దీనికి ప్రధాని సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

అభివృద్ధి చూసి ఓటు వేయండి

- చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, బీఆర్ఎస్ శేరిలింగంపల్లి అభ్యర్థి అరికెపూడి గాంధీ
- నామినేషన్ దాఖలు చేసిన గాంధీ





నవతెలంగాణ-మియాపూర్

బీఆర్ఎస్ హయంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం ఉదయం వివేకానంద నగర్‌లో ని గాంధీ నివాసం నుంచి పార్టీ కార్యకర్తల తో కలిసి నామినేషన్ కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన పథకాల ప్లే కార్డులను చేతు ల్లో పట్టుకుని వివేకానందనగర్ కూకట్‌పల్లి, మియాపూర్ చౌరస్తా, చందానగర్ అంబేద్కర్ స్టాచ్యూ లింగంపల్లి లోని తుల్జా భవాని టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ కార్యా లయంలో తన నామినేషన్ పత్రాన్ని గాంధీ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తొమ్మిదేండ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికీ ఎన్నో సంక్షేమ పథకాలను ఫలాలను అందించిందని ఆయన గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతుల ఆదాయాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. పట్టణ ప్రాంతంలోని ప్రజలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వడంలో ఎంతగానో కృషి చేసిందన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ రంగాన్ని రెండు జోడెద్దుల్లాగా నడిపించిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వాన్ని ప్రజలు తిరిగి ఎన్నుకో వాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఫ్లైఓవర్లను నిర్మించి ప్రజల ట్రాఫిక్ కష్టాలను తీర్చిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రత్యేక పరిస్థితుల రిత్యా దేశంలోనే వివిధ ప్రాంతాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేవిధంగా అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్లు హమీద్ పటేల్, రాగం నాగేందర్‌యాదవ్, దొడ్ల వెంకటేష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, రోజాదేవి రంగారావు, మంజులరఘునాథ్‌రెడ్డి, సింధుఆదర్శ్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్యముదిరాజ్

- పెద్ద షాపూర్ సర్పంచ్ చంద్రశేఖర్
- కవ్వగూడ, నర్కుడ ఎంపీటీసీలు సైతం చేరిక



నవతెలంగాణ - శంషాబాద్

శంషాబాద్‌లో బుధవారం వేలాది మందితో కాంగ్రెస్ నిర్వహించిన భారీ విజయభేరి సభ విజయవంతమైంది. సభలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, పెద్దషాపూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, కవ్వ గూడ ఎంపీటీసీ యాటకారి సంగీత సిద్దేశ్వర్, నర్కుడ ఎంపీటీసీ తొంట గౌతమి అశోక్ వందలాది మంది కార్యకర్తల తో పార్టీలో చేరారు. వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీలో చేరడంతో కాంగ్రెస్‌కి పూర్వ వైభవం వచ్చినట్లయింది.

గతంలో పార్టీలో ప్రముఖ నాయకుడిగా కొనసాగిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, సుల్తాన్ పల్లి సర్పంచ్ గా కొనసాగిన యాటకారి సిద్దేశ్వర్ తన సతీమణి ఎంపీటీసీ సంగీత సిద్దేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ఉన్నారు. నర్కుడ ఎంపీటీసీగా గెలిచి అనంతరం బీజేపీలో చేరిన ఆమె ఇటీవల జరిగిన మార్పులతో బీజేపీని వీడి సొంత గూటికి చేరుకున్నారు. వీరితోపాటు మున్సిపాలిటీ నుంచి కూడా పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన చెక్కల ఎల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని అన్నారు. శంషాబాద్‌లో కాంగ్రెస్ పూర్వ వైభవం రావడంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో పార్టీలో పని చేసిన ప్రముఖ నాయకులు బీఆర్ఎస్ ఆగడాలను తట్టుకోలేక తిరిగి సొంతగూటికి చేరుకున్నారని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పదివేల మెజార్టీ ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జలపల్లి నరేందర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు పిఎస్ సంజయ్ యాదవ్, కోటేష్‌గౌడ్, మహేందర్‌ముదిరాజ్, జిల్లా ఆనంద్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.







శ్రీకృష్ణ కాలనీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తరఫున స్థానిక నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిపాటి శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీ.కుమార్ ముదిరాజ్, పురం విజేందర్‌రెడ్డి, పగడాల జగదీష్, కమ్మరి మల్లేష్, పొర్ల రాజు, చందు పాల్గొన్నారు.

'బీజేపీని గెలిపించాలి'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

బీజేపీని గెలిపించేందుకు యువత సిద్ధంగా ఉన్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం పలువురు ఆ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో గంగారం మల్లేష్, జాజిరావు శ్రీనివాస్, కొంచె శివరాజ్ ముదిరాజ్, జాజిరావు రాము, చంద్ర మాసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తాండూరు అభివృద్ధే రోహిత్ రెడ్డి లక్ష్యం



● సంగంకాలన్ వార్డు మెంబర్ బస్వరాజ్

నవతెలంగాణ-తాండూరురూరల్

తాండూరు అభివృద్ధి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి లక్ష్యమని తాండూరు మండలం సంగం కాలన్ వార్డు సభ్యులు బసవరాజ్ అన్నారు. బుధవారం బసవరాజ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. వారు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తా పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంగం కాలాన్ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



● ఎంపీటీసీ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఎంపీటీసీ నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బార్వాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌కు కాంగ్రెస్ తరపున ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నాయకులు రత్నయ్య గౌడ్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవి, ప్రతాప్ రెడ్డి, రవిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే తాండూరు అభివృద్ధి





● ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం బీఆర్ ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నా రు. బుధవారం పట్టణ కేంద్రంలో వివిధ వార్డులో ప్రచార కార్యక్రమం నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా బీ ఆర్ఎస్ ఉందన్నారు. రోహిత్ రెడ్డితోనే తాండూరు అభివృద్ధి సాధ్యమ వుతుం దన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ రోహిత్‌రెడ్డిని ఆశీర్వ దించి మరోసారి గెలిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తాండూరు పట్టణ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ శోభారాణిబ్, 20వ వార్డ్ కౌన్సిలర్ సంగీత ఠా గూర్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ పట్టణంలోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొడంగల్‌లోని రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేశారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ మాట్లాడుతూ..నిరంతరం ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా, ప్రజల వెన్నంటి ఉంటూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగ డుతూ, దేశ వ్యాప్తంగా అనేక మంది అభిమానులను సంపాదించుకున్న వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్, సర్పంచులు వెంకట్ రెడ్డి, శంకర్ నాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మునీర్, శ్రీనివాస్ రెడ్డి, కటకం శివకుమార్ , కౌన్సిలర్



శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజయ విద్యాలయహై స్కూల్ విద్యార్థులకు వస్త్రాలు అందజేత

నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని విజయ విద్యాలయహై స్కూల్ విద్యార్థులకు బుధవారం ఇంటర్నేషనల్ ఫెడరేషన్ తెలంగాణ యూత్ సెక్రెటరీ కొంపల్లి సంతోష్ కుమార్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వాసవి క్లబ్ అధ్వర్యంలో సంపత్ సహకారంతో దీపావళి పండుగను పురస్కరించుకొని తాండూర్ పట్టణంలోని విజయ విద్యాలయహై స్కూల్లో చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు నూతన వస్త్రాలు అందజే



శారు. కార్యక్రమంలో వైశ్య ఫెడరేషన్ తెలంగాణ యూత్ సెక్రటరీ రొంపల్లి సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి ఆగిరి మహేష్ కుమార్, వైశ్య ఫెడరేషన్ తాండూర్ అధ్యక్షులు కేళిగారి ప్రవీణ్, వాసవి క్లబ్



అధ్యక్షులు రెడ్డి శెట్టి సతీష్, గుమ్మడాల గౌరీ శంకర్ దాదాపురం గురు, వీరేష్, దాదాపురం జగన్, రఘురామ్ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలి



● డీసీసీ కార్యదర్శి సాయి ముదిరాజ్

నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని డీసీసీ కార్యదర్శి సాయి ముదిరాజ్ అన్నారు. బుధవారం చౌడాపూర్ మండలం మందిపల్‌లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి వస్తుందన్నారు. గుర్తుకు ఓటేసి డాక్టర్ రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బుచ్చిబాబు, నాయకులు వెంకటేష్, కేశవులు, గోరెంక మల్లేష్, చంద్రశేఖర్, జోళ్ళ బుచ్చయ్య, పుల్లప్ప, సంటి యాదయ్య, భోగం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ ప్రచారంలో మాజీ మంత్రిప్రసాద్ కుమార్ కూతురు అనన్య, మండల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్పల్లి



మండలం సిరిపురం గ్రామంలో బుధవారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

నవతెలంగాణ-మర్పల్లి

నేను పార్టీ మారలేదు..కాంగ్రెస్‌లోనే ఉన్న

● వార్డ్ మెంబర్ పెంట్యా నాయక్

నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ మండలం పోచమ్మ తండా పంచాయతీ వార్డు మెంబర్ పెంట్యా నాయక్ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరలేదని పెంట్య నాయక్ బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా కండువా కప్పి సోషల్ మీడియాలో ప్రచారం చేశారని సర్పంచ్ శంకర్ నాయక్‌కు తెలిపారు. బుధవారం ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాను కాంగ్రెస్‌ను బీఆర్ఎస్‌లో చేరలేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి, కటకం శివకుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మురికి కుప్పగా కొడంగల్ చేసిన రేవంత్‌రెడ్డి

● నేడు నామినేషన్‌కు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపు

నవతెలంగాణ-కొడంగల్

రేవంత్ రెడ్డి కొడంగల్‌ను కుప్పం చేస్తా అని మురికి కుప్పగా మార్చారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరటే రాజు అన్నారు. కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ యువ నాయకులు హీతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ యువ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ 50 ఏండ్లలో ఏం చేసిందని ప్రశ్నించాలన్నారు. యువత ప్రశ్నించకపోతే కొడంగల్ వెనుకబాటుకు గురవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు నరేష్, మహేష్, మడిగే శ్రీనివాస్, కవిత, మల్లయ్య, జావీద్ తదితరులు పాల్గొన్నారు.



బీఎస్పీ అభ్యర్థి 10న నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-కొడంగల్

కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిని నర్మద కిష్టప్ప ఈ నెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు నామినేషన్ వేయనున్నారని తెలిపారు. కొడంగల్ స్థానిక అభ్యర్థిగా బీసీల్లోని కురువ సమాజిక వర్గానికి చెందిన ఒక అడ్డ బిడ్డగా ఒక మహిళ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని వారు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సొదరులందరూ నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా కోరారు.

రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-తాండూరు రూరల్

కాంగ్రెస్ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి కుమారుడు అభినాష్ రెడ్డి పార్టీ కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. పార్టీ నాయకులు విజయకుమార్. పార్టీ కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం





జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి

నవతెలంగాణ-మహేశ్వరం

బీఆర్ఎస్‌తోనే మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మహేశ్వరం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రచారంలో భాగంగా పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్‌తో కలిసి ఆమె ప్రజలను కలిసి, కారు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకూ అందుతున్నాయని అన్నారు. తెలంగాణలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆమె అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గుచూపుతున్నారని ఆమె తెలిపారు. నియోజక వర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులే ఆమె గెలుపునకు బాటలు పడుతున్నాయన్నారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, మార్కెట్ -కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, ఎంపీటీసీ నడికూడి రమేశ్, పీఏసీఎస్ డైరెక్టర్ పాల్కం బాలయ్య, నియోజక వర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అదిల్ అలీ, ఎంపీటీసీ కుమారి రాయప్ప, మండల వర్కింగ్ ప్రసిడెంట్ వర్కల యాదగిరిగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు క్రిష్ణయాదవ్, నాయకులు నవీన్, కరోళ్ల రాజేశ్, బాల్ రాజ్, హాజీబాబ, వెంకటేశ్, సంజీవ, రవీందర్ నాయక్, ఎస్ కే ఆజాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు





నవతెలంగాణ-చేవెళ్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు అనుబంధ గ్రామమైన వెంకన్నగూడ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కొండన్నగారి రామ్ రెడ్డి వందమంది కార్యకర్తలతో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'సర్పంచ్ ఎన్నికలకు అలోచించి ఓటు వేస్తాం.. కదా మరి ఎమ్మెల్యేను ఎన్నుకోవడం ఆలోచన చేయాలనీ, అవతల వ్యక్తి ఏలాంటి వ్యక్తో అలోచించి ఓటేయ్యాలి. యువకుడు ఇంద్రన్న వారసుడు కార్తీక్ రెడ్డి తనను ముందుండి నడిపిస్తున్నారని వివరించారు. హైదరాబాద్ సేఫ్ జోన్ అన్ని దేశంలో అన్నీ ప్రాంతల వారు హైదరాబాద్ బాట పట్టారు. పదేండ్ల నుంచి ఎలాంటి కరిఫ్యూ లేదు, బీజేపీ మతతత్వ పార్టీ నుంచి ఒకరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిండు. నేను భూ దందాలు చేయాలే.. ఎవరిని బెదిరించలే.. అలాంటివి ఉన్నట్లు ఉంటే నేనే ఇప్పుడే రాజీనామా చేస్తా అన్నారు. చరిత్ర ఉన్న కాంగ్రెస్ ఇలాంటి వ్యక్తికీ ఇచ్చిందంటే ఎంతకు దిగజారిందంటే.. ప్రజల కోసం కేసులు ఉంటే ఓకే..కానీ మనుషులను చంపిన కేసులు.. పరారిలో ఉన్న వ్యక్తి పేరు పైన 30 కేసులు ఉన్నాయాని వాళ్లే చెబుతున్నారు. సుపారీ కేసులు ఉన్న వ్యక్తిని ఏమనాలి. భూ దందాలు, మర్డర్ కేసులు, బెదిరించినవి.. ఆయుధాల కేసులు ఆయనపై ఉన్నాయి.. మరికొన్ని రోజుల్లో ఎవరు ఎలాంటి వాళ్ళో చేవెళ్ల ప్రజలకు తెలుస్తుంది' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యాశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్
- తక్కళ్ళపల్లి లో ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్ అన్నారు. బుధవారం యాచారం మండల పరిధిలోని తక్కళ్లపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని తెలిపారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. అందుకే తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ పాలనను విస్మరించారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కిషన్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. అందుకే ప్రజలంతా గులాబీ జెండా వైపు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంబాళ్లపల్లి సంతోష, బీఆర్ఎస్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203, సాధారణ ధాన్యం రూ. 2180
- వ్యవసాయ మండల అధికారి సందీప్



నవతెలంగాణ-యాచారం

రైతులంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మండల అధికారి సందీప్ అన్నారు. బుధవారం యాచారం మండల కేంద్రంలో డీసీఎంఎస్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యవసాయ అధికారులు సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం రూ.2203లు, సాధారణ ధాన్యం రూ.2180ల చొప్పున ప్రభుత్వం ధరను నిర్ణయిం చిందని తెలిపారు. రైతులంతా కొనుగోలు సెంటర్‌ను ఉపయోగిం చుకోవాలన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రయివేట్ వ్యక్తులకు అమ్మి మోసపోకుండా ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సెంటర్‌లో దాన్యం తడవకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

నేడు బండి సంజయ్ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-కందుకూరు

నేడు కేంద్ర కమిటీ నాయకులు బండి సంజయ్ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్టు బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలోని దెబ్బడగూడ, మహమ్మద్ నగర్, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున యువకులు, సంఘాల నాయకులు పెద్దలు, బీజేపీ పార్టీలో చేరారు. బీజేపీలో చేరిన నాయకులు దెబ్బడగూడ గ్రామానికి చెందిన ఎమ్మ అంజయ్య, బండ భిక్షపతి, వస్పరి పాండు, బండ జంగయ్య, బండ రామస్వామి, శ్రీను బడక మల్లేష్, మల్లేష్, నరసింహ, పెద్ద కురుమ, శ్రీను, శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు చేరారు. కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ హెల్మెట్ దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, కొత్తగూడ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, కొంతం జంగారెడ్డి, బాబురావు, మాజీ సర్పంచ్ పున్న భిక్షపతి, భక్క మల్లేష్, గౌర ప్రభాకర్, నిమ్మ అంజిరెడ్డి, ఉటు మహేందర్, సురసాని భూమి రెడ్డి, కళ్లెం సుధాకర్ రెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, పాండు, దిలీప్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోముల దయానంద్ గౌడ్‌కు బీజేపీ నాయకులు మద్దతు

నవతెలంగాణ-యాచారం

బీజేపీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్‌గౌడ్ నామినేషన్‌కు మద్దతుగా యాచారం నుంచి తరలి వెళ్లారు. బుధవారం యాచారంలో దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజా సంక్షేమన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, నాగని యాదయ్య, గోగికర్ రమేష్, నక్క శ్రీనివాస్, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పాలనను తరిమికొట్టండి

- చెవెళ్ల సర్పంచ్ శైలజారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీఆర్ఎస్ పాలనను తరిమి కొట్టండి అని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి, కేసారం గ్రామాల్లోని పలు కాలనీలలో తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభారత్‌ను గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పని చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్‌గారి గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, కేసారం గ్రామ సర్పంచ్ రమేశ్‌గౌడ్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళ ప్రధాన మండల కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



- గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి
- కాంగ్రెస్‌లో చేరిన ముడిమ్యాల్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ ఎర్ర మల్లేష్

నవతెలంగాణ-చేవెళ్ల

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంతో కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. పామేన మాజీ సర్పంచ్ దవల్‌గారి గోపాల్ రెడ్డి, మల్గారి అంజిరెడ్డిల ఆధ్వర్యంలో మండల పరిధిలోని ముడిమ్యాల్ పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎర్ర మల్లేష్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల ఆదరణ పెరుగుతోందనీ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్మకంతో పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపుతో పాటు రాబోయే రోజుల్లో మంచి పదవులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర గోపాల్, దవల్ గారి శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర కిష్టయ్య బాబు, అనిల్ శేఖర్,ఎర్రోనికటాల వార్డు సభ్యులు ఎర్ర రాజు, ఎర్ర మల్లేష్, నాయకులు ఎర్ర నర్సింలు, గోపాల్, రాములు, సుధాకర్, శ్రీశైలం, చిలుకూరి గోపాల్, శివ కుమార్, మల్లేష్, మాణిక్యం, మాధవ్, చిన్న మల్లేష్, సత్యనారాయణ, నాగేష్, రవీందర్, చేవెళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలు

- రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్

నవతెలంగాణ-మహేశ్వరం

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నుంచి కిచ్చనగారి లక్ష్మారెడ్డి 2 నామినేషన్లు, భారత రాష్ట్ర సమితి నుంచి అభ్యర్థి తరుపున ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్1, స్వతంత్ర అభ్యర్థిగా కె. శ్రీకాంత్ 1, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుంచి డి.నర్సింహ్మారెడ్డి 1, జై మహభారత్ పార్టీ నుండి హుమా అబ్బాసీ 1 నామినేషన్లు దాఖాలు చేసినట్టు అధికారులు తెలిపారు.



'ఎన్ని' కళలు

ఇస్త్రీ చేస్తూ.. ఓటు అడుగుతూ..



తాండూరులో ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా బట్టలు ఇస్త్రీ చేస్తూ ఓటర్లకు ఆకట్టుకున్నారు.

నవతెలంగాణ-తాండూర్

ఓట్ల ముచ్చట్లు

వొచ్చరా ఐదేండ్ల పండుగ

ఎగిలివారంగా అత్తరట
చేతులెత్తి మొక్కుతరట
చేసేపని నాదంటరట
నీకెందుకు నేనున్నానంటరట..
బోల్లుతోమి బట్టలుతికి
పొరగండ్ల మూతులుకడిగి
మీరే దేవుళ్లని..
కాళ్లావేళ్లాపడుతరట..

గోసి, రైకలిచ్చి
బీరు, బిర్యానీలిచ్చి
ఐదేండ్ల పండుగ అంటరట..
నమ్మి నువ్వు ఓటువేత్తే..
ఐదేండ్లు కారంపొడే దిక్కట
నాయకుడని నమ్మబోతే
మిమ్ముల ముంచుకపోతరట..

ఓటంటే ఐదేండ్ల పండుగకాదట
నీ భవిష్యత్తును నిర్ణయించే అస్త్రమట
నమ్మబోకు.. నమ్మబోకు
దొంగ మాటలను నమ్మబోకు

అమ్ముకోకు.. అమ్ముకోకు
నీ ఓటును అమ్ముకోకు..
పనిజేసేటోనికే పట్టం కట్టు..
పనిచేయనోనికి సున్నం పెట్టు..

- పోకల మధు